# సంఖ్యా కాండము 12వ అధ్యాయము

## మిర్యాము అహరోనుల సణుగుడు

మోషే కూషుదేశపు స్త్రీని పెండ్లిచేసికొనియుండెను గనుక అతడు పెండ్లిచేసికొనిన ఆ స్త్రీనిబట్టి మిర్యాము అహరోనులు అతనికి విరోధముగా మాటలాడిరి. 2 వారు – మోషేచేత మాత్రమే యెహోవా పలికించెనా? ఆయన మా చేతను పలికింపలేదా? అని చెప్పుకొనగా 3 యెహోవా ఆ మాటవినెను. మోషే భూమిమీదనున్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు. 4 యెహోవా– మీరు ముగ్గురు ప్రత్యక్షపు గుడారమునకు రండని హఠాత్తుగా మోషే అహరోను మిర్యాములకు ఆజ్ఞనిచ్చెను. ఆ ముగ్గురు రాగా 5 యెహోవా మేఘస్తంభములో దిగి ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్ద నిలిచి అహరోను మిర్యాములను పిలిచెను. 6 వారిద్దరు రాగా ఆయన – నా మాటలు వినుడి; మీలో ప్రవక్త యుండినయెడల యెహోవానగు నేను దర్శనమిచ్చి అతడు నన్ను తెలిసికొనునట్లు కలలో అతనితో మాటలాడుదును. నా సేవకుడైన మోషే అట్టివాడు కాడు. 7అతడు నా యిల్లంతటిలో నమ్మకమైనవాడు. 8 నేను గూఢభావములతో కాదు, దర్శనమిచ్చి ముఖాముఖిగా అతనితో మాటలాడుదును; అతడు యెహోవా స్వరూపమును నిదానించి చూచును. కాబట్టి నా సేవకుడైన మోషేకు విరోధముగా మాటలాడుటకు మీరేల భయపడలేదనెను. 9యెహోవా కోపము వారిమీద రగులుకొనగా ఆయన వెళ్లిపోయెను.

**Numbers 12**: ***God rebukes the murmuring of Aaron and Miriam.*** 12:1 And Miriam and Aaron spake against Moses because of the Ethiopian woman whom he had married: for he had married an Ethiopian woman. 12:2 And they said, Hath the LORD indeed spoken only by Moses? hath he not spoken also by us? And the LORD heard *it.* 12:3 (Now the man Moses *was* very meek, above all the men which *were* upon the face of the earth.) 12:4 And the LORD spake suddenly unto Moses, and unto Aaron, and unto Miriam, Come out ye three unto the tabernacle of the congregation. And they three came out. 12:5 And the LORD came down in the pillar of the cloud, and stood in the door of the tabernacle, and called Aaron and Miriam: and they both came forth. 12:6 And he said, Hear now my words: If there be a prophet among you, *I* the LORD will make myself known unto him in a vision, *and* will speak unto him in a dream. 12:7 My servant Moses *is* not so, who *is* faithful in all mine house. 12:8 With him will I speak mouth to mouth, even apparently, and not in dark speeches; and the similitude of the LORD shall he behold: wherefore then were ye not afraid to speak against my servant Moses? 12:9 And the anger of the LORD was kindled against them; and he departed.

## సణుగుడి ఫలితము

10 మేఘమును ఆ ప్రత్యక్షపు గుడారముమీదనుండి ఎత్తబడెను; అప్పుడు మిర్యాము హిమమువంటి తెల్లని కుష్ఠుగలదాయెను; అహరోను మిర్యామువైపు చూచినప్పుడు ఆమె కుష్ఠుగలదిగా కనబడెను. 11 అహరోను – అయ్యో నా ప్రభువా, మేము అవివేకులము; పాపులమైన మేము చేసిన యీ పాపమును మామీద మోపవద్దు. 12 తన తల్లి గర్భములోనుండి పుట్టినప్పటికే సగము మాంసము క్షీణించిన శిశు శవమువలె ఆమెను ఉండనియ్యకుమని మోషేతో చెప్పగా 13 మోషే యెలుగెత్తి – దేవా, దయచేసి యీమెను బాగు చేయుమని యెహోవాకు మొఱపెట్టెను. 14 అప్పుడు యెహోవా మోషేతో ఆమె తండ్రి ఆమె ముఖము మీద ఉమ్మివేసినయెడల ఆమె యేడు దినములు సిగ్గుపడునుగదా; ఆమె పాళెము వెలుపట ఏడు దినములు ప్రత్యేకముగా ఉండవలెను. తరువాత ఆమెను చేర్చుకొన వలెను. 15 కాబట్టి మిర్యాము ఏడు దినములు పాళెము వెలుపటనే గడిపెను. మిర్యాము మరల చేర్చబడువరకు జనులు ముందుకు సాగరైరి. 16 తరువాత జనులు హజేరోతు నుండి సాగి పారాను అరణ్యములో దిగిరి.

***Miriam struck with leprosy, and healed at the prayer of Moses.*** 12:10 And the cloud departed from off the tabernacle; and, behold, Miriam *became* leprous, *white* as snow: and Aaron looked upon Miriam, and, behold, *she was* leprous. 12:11 And Aaron said unto Moses, Alas, my lord, I beseech thee, lay not the sin upon us, wherein we have done foolishly, and wherein we have sinned. 12:12 Let her not be as one dead, of whom the flesh is half consumed when he cometh out of his mother's womb. 12:13 And Moses cried unto the LORD, saying, Heal her now, O God, I beseech thee. 12:14 And the LORD said unto Moses, If her father had but spit in her face, should she not be ashamed seven days? let her be shut out from the camp seven days, and after that let her be received in *again.* 12:15 And Miriam was shut out from the camp seven days: and the people journeyed not till Miriam was brought in *again.* 12:16 And afterward the people removed from Hazeroth, and pitched in the wilderness of Paran.